**కథ**

**ఎస్. సుభాషిణి**

**ఆ**కలి దంచేస్తో వే తల్లీ! అమ్మా శ్వే ా! పని రాక్షసీ! ఎప్పుడూ ఉండేదే పని. ఆత్మారాముడు గొడవ పెట్టే స్తున్నాడు. లేస్తా ా? లేదా?" ఆకలి పెంచిన అసహనంతో అరిచినంత పన్చేసింది అవని.

''అసలు నీకు అవని అని పేరెలా ట్టారో కానీ ఆవగింజంతైనా సహనం, ఓర్పు దు నీలో. అసలు అవని అంటే అర్థం తెలుసా సు?'' మాని టర్ మీద నుండి దృష్టి మరల్చక డానే అంది శ్వేత.

''ఈ సి.డి. ఎన్నిసార్లు ప్లే చేసినా లాభం లేదు కానీ, క్లాస్ తీస్కోడం మాని, త్వర లే. టైమెం

# వేలంటైన్ గిఫ్ట్

తైందో చూశావా అసలు? లంచ్ ర్ అయిపో తోంది కూడా'' ఉసూరుమంటూ ర్ లాక్చేసి కూర్చుంది అవని.

''అంతగా ఆకలితో అలమ కించకపోతే, నువ్వెళ్ళి లంచ్ చేసెయ్యరాదూ. వాలంటే నా బాక్స్ కూడా తీసుకెళ్ళు'' శ్వేత ఏ ాత్రం లెక్క చెయ్యకుండా టకటకా తన పని ానిచ్చేసుకుం టోంది.

''ఈ రెండేళ్ళుగా నువ్వు లేకుం నేనేనాడైనా భోజనం చేశానా శ్వేతా? కొత్తగా మాట్లాడుతు న్నావే? ఫర్వాలేదులే తల్లీ, నీ పని ిచ్చుకునే రా తీరిగ్గా. అందాకా ఆ సేపరెటు పడే ్య. వేలంటైన్ డే షాపింగ్‌న్యూస్ చూస్తాను. రేపే ేలంటైన్స్‌డే! షాపులన్నీ మంచి సందడిగా వు వాయి. పేవ్ మెంట్ల మీద కూడా రోజాలు , రకరకాల బొకేలు, బెలూన్లు, గిఫ్ట్ ఐటమ్స్ ెలువుతీరుం టాయి''

''ఇదిగో నేను త్వరగా తెమిలి రావ ంటే, నువ్వు అతిగా వాగకుండా సైలెంట్‌గా పేప ు చూసుకో. నన్ను డైవర్ట్ చేసి డిస్టర్బ్ చేస్తే నీకే న ం'' వార్నింగి చ్చింది శ్వేత.

''ఊ. సర్లే అయితే! త్వరగా ానియ్ నువ్ మాత్రం'' అంటూ 'షాప్ వాచ్' పే లు చూసుకో వడంలో మునిగిపోయింది అవని.

శ్వేత, అవని అనడానికి కొలీగ్స్ యినా మంచి స్నేహితులు. శ్వేత అందంగా, హ ందాగా, గంభీ రంగా వుంటే అవని చిలిపిగా వుంట ంది. అరమరి కలు లేకుండా అందరినీ కలిపేసుక ంటుంది. గల గలా మాట్లాడ్డం తన ప్రత్యేకతైతే, ్త చిరునవ్వు తోనే ప ెడ్తుంది.

శ్వేత ి ్రించుకోకపోయినా ఆఫీస్‌లోని విశేషా లన్నీ పో శ్వేత చెవిలో వేస్తుంటూంది అవని. శ్వేతకి ప పనే ముఖ్యం. అన్నీ టార్గెట్ల ప్రకారం జరిగిపో నే పట్టుదల. 'ఎఫిషియంట్ లేడీ'గా పేరు తె కుంది కంపెనీలో. మనస్తత్వాల్లో ఆపో జిట్ అ ా, వీళ్ళిద్దరూ ఆప్తమిత్రులైపోయారు.

''ఊ. ద వెళ్దాం'' అంటూ లేచించి శ్వేత సిస్టమ్ ష డౌన్ చేస్తూ.

అంద ి లంచ్ కానిచ్చి వెళ్ళిపోయారేమో హాల్ చాలావ ా ఖాళీ అయిపోయింది. ఇలా వుంటే హాయిగ ఉంటుంది శ్వేతకి. రిలాక్స్‌డ్‌గా అవని చెప్పే క ్లు వింటూ, హాయిగా నవ్వుకుంటూ లంచ్ చే ్యచ్చు.

''బాగ ఆకలన్నావుకదా అవనీ! నా బాక్స్ కూడా తీసుకో. ాకెలాగూ పెద్దగా తినాలని లేదు'' బడలి కగా వెన . వాలింది శ్వేత.

''పిచ్చి ిచ్చి వేషాలు మాని భోజనం చెయ్యి. ఆకల్లేక ఎలా వుంటుంది? ఇంకా ఏదో పని మిగిలు ుంది. దాని మీద ధ్యాసతో పొట్టని పట్టించు ్వడం లేదు'' అంటూ కసిరి శ్వేత్ బాక్స్ క డా ఓపెన్ చేసింది.

అవ ి ిభిమానం ముందు తల వంచక తప్ప లేదు శ్వే ి.

''శ్వే ! రేపు వేలంటైన్స్‌డేకి నీ ఆరాధకుడు మంచి ి ఏమైనా ఇస్తాడేమో!'' ఉన్నట్లుండి సీరి యస్‌గా ంది అవని.

''ఏ ా ాధకుడూ?'' సాలోచనగా సాగదీసింది శ్వేత.

''ఇం ్రు? నీ ప్రేమసాగరంలో పడి మునగలేక తేల్లేక త లేక తికమికలు పడిపోతున్న మానవుడు మహేష్.

''జస్ట్ ్టప్. చెత్తవాగుడు వాగక. అయినా నీకేం పనిలేదా మీ డిపార్ట్‌మెంట్లో. తీరిగ్గా కూర్చుని యిటు ిటి వాటి గురించి ఆలోచిస్తున్నావా? అయి ా అతనెవరు? నేనెవరూ? నాకెందుకిస్తాడు అటువంటి గిఫ్ట్? ఎక్కడలేని తలతిక్క అయిడి యాలన్నీ తమకే వస్తాయి'' విసుక్కుంది శ్వేత.

శ్వేత తిట్లని పట్టించుకోకుండా ''ఏమో నాకలా అనిపించింది ఎందుకో. రేపు తప్పకుండా అతను నీకు గిఫ్ట్ యిచ్చి తన ప్రేమని డిక్లేర్ చేస్తాడని'' చాలా మామూలుగా అనేసింది అవని.

''అసలు నీ బుర్రకి యిలాటి అర్థం పర్థంలేని ఆలోచనలెలా వస్తాయ్? నీకేం పనిలేకపోతే కాస్త నాకు పేపర్స్ సార్ట్ అవుట్ చేసి పెట్టు. బుద్ధి పెడదా రులు పట్టదు'' కసిరింది శ్వేత.

అవని తమాషాగా భుజాలెగరేసి చిలిపిగా నవ్వుతూ 'ప్రేమ ఎంత మధురం. ప్రియురాలు అంత కఠినం' అంటూ పాడుతూ వాష్‌బేసిన్ దగ్గ రికి పరిగెత్తింది దొరికితే దెబ్బపడ్తుందనే భయంతో.

ఆ తర్వాత ఓ గంట శ్వేత ఎందుకో చాలా అశాం తిగా గడిపింది.

★ ★ ★

మహేష్ హెచార్ మేనేజర్. పర్వాలేదు. అందంగా ఉన్నట్లే లెక్క. శ్వేతలాగానే చాలా సిన్సి యర్ వర్కర్. పనంటే ప్రాణం. తన డిపార్ట్‌మెంటు నంతా గుప్పెట్లో పెట్టుకొని మరీ పనిచేయిస్తాడు. సెమినార్లు, వర్క్‌షాప్స్, ఫ్లాలెస్‌గా కండక్ట్ చెయ్యి డంలో దిట్ట. మంచి ఆర్గనైజర్! యాన్యువల్ డే సెల బ్రేషన్స్ అయినా, స్పోర్ట్స్ అయినా, అన్నీ ఎక్కడా మాట రాకుండా ఎరేంజ్‌మెంట్లన్నీ అమోఘంగా చేయిస్తాడు. మేనేజ్‌మెంట్ దృష్టిలో అతనో గొప్ప ఎసెట్ కంపెనీకి. కానీ అతనికి ఒకే ఒక వీక్‌నెస్! అది శ్వేత! శ్వేతంటే అతనికి పిచ్చి ఆరాధన. అన్ని చోట్లా ఎంతో హుందాగా, సంస్కారవంతంగా ప్రవ ర్తించే మహేష్, శ్వేత కనిపిస్తే మాత్రం కళ్ళు మర ల్చుకోలేడు. అది మర్యాద కాదని తెలిసినా, మాను కోలేని దౌర్బల్యం. అతని కళ్ళల్లో శ్వేతంటే వున్న ఇష్టాన్నంతా గుమ్మరిస్తాడు. అతని చూపులు లేజర్ కిరణాల్లా సుతిమెత్తగా గుండెల్లోకి దిగిపోతు న్నట్లనిపించి శ్వేత చాలా యిబ్బందిగా, అనీజీగా ఫీలైపోతుంటుంది. దానితో తెలియని చిరాకూ, నిరసన, అతనిపట్ల! మహేష్‌కి శ్వేతంటే దేవత అని స్టాఫ్ అందరికీ అర్థం అయినా శ్వేత మాత్రం రవ్వం తైనా లక్ష్యపెట్టదు.

స్టాఫంతా కలిసే సందర్భాల్లో శ్వేత చుట్టూ ఏదో పనిపెట్టుకుని తిరుగుతాడతను. అందరు కలిసే ఫంక్షన్స్‌లో, డిన్నర్స్‌లో శ్వేతకి దగ్గరుండి స్పెషల్

మర్యాదలు చేస్తాడు. అది అందరి దృష్టి ఆకర్షిస్తుంటే శ్వేతకి ఒకప్పుడు స్పెషల్‌గా అవ్వడం కూడా జరుగుతుంటుంది. క పైకి మాత్రం నిర్లక్ష్యం. పూర్ మహేష్!

మర్నాడు శ్వేత పార్కింగ్ లాట్‌లో స్కూటీని పార్క్ చేస్తుంటే 'గుడ్‌మార్నింగ్' అన్న గొంతు విని వెనక్కి తిరిగి చూసి త బడిపోయింది.

ఎదురుగా చిన్న గిఫ్ట్ పేకెట్‌తో నవ్వుతూ చూస్తున్నాడు మహేష్! అవని ఇంట్యూషన్ కరెక్టే కొంపదీసి. గుండె స్పీడందుకుంది కళ్ళు పెద్దవి చేసి తిరిగి విష్ చెయ్యడం కూడా మర్చిపోయి చూస్తుండిపోయింది శ్వేత. జరుగుతోంది ఏమీ మైండ్‌లో రిజస్టర్ అవ్వడంలేదు సరిగ్గా. సడెన్‌గా వెనక్కి తిరగడంతో ముందుకి పడిన పొడవైన జడా పింక్ సెల్వార్ కమీజ్‌లో లేలేత గులాబీలా వున్న శ్వేత మనోహర రూపం చూస్తూ మహేష్ కూడా మూగబోయాడు.

ముందుగా తేరుకున్న శ్వేత ''గుడ్ మార్నింగ్ మిస్టర్ మహేష్'' అంటూ తప్పుకుని వెళ్ళిపోబోయింది.

''ఒక్క నిముషం మేడమ్. హేపీ వేలంటైన్స్ డే! దీసీజ్ ఫర్యూ. కాదనకండి. ప్లీజ్'' అంటూ ఆల్‌మోస్ట్ బలవంతంగా తన చేతిలో గిఫ్ట్‌ని పెట్టేసి ఆగకుండా వెళ్ళిపోయాడు మహేష్.

శ్వేత కంగారుగా చుట్టూ చూసింది. ఎవరి కంట్లోనైనా ఈ సీన్ పడిందేమోనని. లక్కీగా చుట్టుపక్కలెవరూ లేరు. దూరంగా సెక్యూరిటీ అతను ఎటో చూస్తున్నాడు. శ్వేత తేలిగ్గా వూపిరి తీసుకుంది.

'ఇదేమిటిలా చేశాడీ మహానుభావుడు? ఎంత ధైర్యం ఇతనికి? అయోమయావస్థలో ఏమీ పాలుపోవడం లేదు. ముందు అతని కంట్లో పడకుండా దాచేయాలి దీన్ని' అనుకుంటూ, హేండ్‌బ్యాగ్‌లో కుక్కేసింది పేకెట్‌ని. బుర్ర పనిచేయడం మానేసింది. కానీ గుండె మాత్రం యింకా పరుగులు పెడ్తానే ఉంది రేస్ గుర్రంలా. వచ్చి సీటులో కూలబడి కా పు కళ్ళు మూసుకుంటేనేగానీ మనసు స్థిమితపడ లేదు. భయం, ఆశ్చర్యం కోపాన్ని ఓవర్ టేక్ చేశాయి.

అతనిచ్చిన గిఫ్ట్‌ని తనస్సలు అంగీకరించ రాదు. అసలు తనెందుకు తీసుకోవాలి. తిరి చ్చెయ్యాలి. కానీ ఎలా. అందరూ చూస్తారు, అ క సీన్ అయిపోతుంది ఆఫీస్‌లో. పోనీ అవని సం హా తీసుకుంటే! అది మరీ హడావుడి చేసి పారేస్తుం ). తనసలే మహేష్ పార్టీ. తన సపోర్ట్ అంతా అత కే. ఏం చెయ్యాలో పాలుపోలేదు. నా ఖర్మ కాకపోతే ఈ వేలంటైన్స్ డే ఇప్పుడే రావాలా. ఇప్పుడెన్నను కుని ఏం లాభం? అసలు అంత ప్రొద్దున్నే అనుకోకుండా అతన్ని అ త దగ్గరగా చూడ్డంతో బుర్ర పనిచెయ్యలేదుకానీ. లేకపోతే ''సారీ'' అంటూ తిప్పికొట్టేదే. తన చేస్తుందనే కదా అతనా అవకాశమివ్వకుండా పారిపోయాడు. ఏదో ఒకటి ఆలోచించి ఎత్తుకి పైఎత్తు వేసి చిత్తు చెయ్యాల్సిందే ఆ మనిషిని. బుద్ధిలేకపోతే సరి, గిఫ్టట, గిఫ్ట్' స్వగతంలో ములిగిపోయిన శ్వేతని ''హేపీ వేలంటైన్స్‌డే'' అంటూ వచ్చిన అవనిని చూసి చిర్రెత్తుకొచ్చింది. ''ఏమిటి పోడి వేలంటైన్స్‌డే. నువ్వు కూడానూ'' రుసరుసలాడింది శ్వేత.

''నువ్వు కూడాను అంటున్నావు. ఆల్రెడీ నీకెవరైనా చెప్పేశారా కొంపదీసి. నా ఇంట్యూషన్ నిజమై పోయిందా శ్వేతాదేవీ'' గుచ్చి గుచ్చి చూసింది అవని.

''ప్రొద్దుటే న్యూసెన్స్ చెయ్యక. వెళ్ళి పన్జూసుకో బుద్ధిగా. కావాలంటే కనపడిన వాళ్ళందరికీ వేలంటైన్స్ డే విషెస్ చెప్పుకుంటూ పో. మీ డిపార్ట్‌మెంట్ వాళ్ళకి పనా, పాటా'' గయ్యిమంది శ్వేత.

''నన్నేమన్నా అను పడతాను. మా హెచార్‌నన్నా వంటే ఫ్రెండ్‌వని కూడా చూడను. జాగ్రత్త'' తమాషాగా బెదిరిస్తూ ''అయినా నువ్వేంటివ్వాళ స్పెషల్‌గా తయారైనట్టున్నావు. తెగ మెరిసిపోతున్నావు'' చిలిపిగా శ్వేత చున్నీ లాగేసి పారిపోయింది.



## తీపికబుర్లు

క్రికెట్ అభిమానులకి వినోదాన్ని పంచిన మందిరాబేదీ ఇప్పుడు చాలా అందంగా కన్పిస్తోంది. రాజ్‌కౌశల్ కొత్త చిత్రం 'షాదీకా లడ్డూ'లో డిఫరెంట్‌గా, గ్లామరస్‌గా కన్పించనున్న మందిరా ముందు ముందు నటించే చిత్రాలకి ఈ చిత్రం మంచినాందిగా భావిస్తోంది. ఇదిలా ఉండగా 'డైవోర్స్' చిత్రంలో ఆమె టీవీ రిపోర్టరుగా నటించనుంది. క్రికెట్ అభిమానుల్ని అలరించినట్టే తన అభినయం, అందచందాలతో సినిమాలో కూడా నటిస్తే ఆమెకి ఇక తిరుగే ఉండదంటున్నారు. చూద్దాం ఏం జరగనుందో!



'అమ్మయ్య! ఇప్పుడు కాస్త ప్రశాంతంగా ఆలోచించుకోవచ్చు. ఏం చెయ్యాలో. అయినా ఈ అల్లరి అవని ఎలా గెస్ చేసిందబ్బా' అనుకుంటూ డెస్క్‌లోకి కోసం బేగ్ తీస్తూంటే మళ్ళీ అతనిచ్చిన గిఫ్ట్ ప్రత్యక్షం. 'పోనీ అందులో అసలేముందో చూస్తే' స్వంత క్యూరియాసిటీ. 'అతనంటే ఇంట్రెస్ట్ లేనప్పుడు ఆ గిఫ్ట్ ఏదైతేనేం' ఈగో తొంగి చూసింది. ఈగో, క్యూరియాసిటీ యుద్ధంలో క్యూరియాసిటీ గెలిచి పేకెట్ ఓపెన్ చేయించింది చివరికి.

'అందమైన రోజాలున్న గిఫ్ట్ రేపర్‌లో ఇంకా అందంగా వున్న నగిషీలు చెక్కిన చక్కని వెండి బాక్స్. దాని నిండా కేడ్‌బరీస్ చాక్లెట్లు! వాటి మధ్య చిన్ని చిన్ని రోజ్‌బడ్స్ డిజైన్ వున్న గులాబీ రంగు కవర్. 'అబ్బ! చాలా రసహృదయుడు' అనుకోకుండా వుండలేకపోయింది. ఆ కవర్‌లో చిన్న పింక్ స్లిప్. అది తీస్తుంటే ఏదో పరిమళం అలవోకగా కమ్ముకుంది శ్వేతని.

''శ్వేతగారూ!

ఎంతో ఇష్టంగా సంబోధించాలని మనసు మారాం చేస్తున్నా, మీ కోపం గుర్తొచ్చి భయం వేసింది. భావాల్ని భాషలో పెట్టే అదృష్టం నాకు లేదు గనక నేను మిమ్మల్నిన్నాళ్ళూ మూగగా ఆసిగించానని నాకర్థమైంది. మీరంటే నాకెంతో ఇష్టమని గ్రహించారు మీరు. కాని నేనంటే మీకెంతో చిరాకూ, విసుగూ. నా యిష్టాన్ని నేనూ, మీ చిరాకుని మీరూ దాచుకోలేకపోయాం. డజంట్ మేటర్! ఈ రోజు ప్రేమికుల రోజు. మీరు కాకపోయినా నేను ప్రేమికుడినే. అందుకే మీరు గ్రహించలేని, మీరు యిష్టపడే కాను కని ఇస్తున్నానివ్వాళ. నా పొడగిట్టని మీకు దూరంగా వెళ్ళిపోతున్నాను. ఎస్! మిమ్మల్ని చూస్తూ ఇష్టాన్నీ ప్రేమనీ దాచుకోలేను. అందుకే ఈరోజు నా రిజిగ్నేషన్ సబ్మిట్ చేస్తున్నాను. ఇంక మీ కళ్ళ బడను. సంతోషం కదూ! నాకు తెలుసు. బహుశా ఈ ప్రపంచంలో ఇటువంటి వేలంటైన్ గిఫ్ట్ అందుకున్న ఘనత మీదేనేమో! ది గ్రేట్ శ్వేత! బై అండ్ గుడ్ లక్!

-మహేష్

పి.ఎస్:- అన్నట్టు మీకు క్యాడ్‌బరీస్ చాలా యిష్టం కదా! ఈ శుభ సందర్భంలో నోరు తీపి చేస్కోండి!

శ్వేత మైండ్ బ్లాంక్ అయిపోయింది. ఇదేమిటిలా షాకిచ్చి మానవుడు. అసలేం జరుగుతోందో అర్థం కాలేదు నా గురించి, కేవలం నా గురించి ఇంత మంచి జాబ్‌ని వదులుకొని వెళ్ళి పోతున్నాడా పిచ్చివాడా? ఏమో ప్రేమా, పిచ్చీ రెండూ ఒకటేననంటారు కదా. మరీ యింత యిదా? తనంటే వున్న యిష్టాన్ని ఎంత విలక్షణంగా తెలిపాడు. అయినా అతని ప్రేమని రెసిప్రోకేట్ చెయ్యలేకపోయింది. కనీసం ఫ్రెండ్లీగానైనా ఎందు కుండలేకపోతోంది తను. పాపం చాలా హర్ట్ అయి నట్లున్నాడు. అయినా నాకెందుకింత అహం? కంపెనీలో ఎంతో మంచి పేరున్న అతనంటే తన కెందుకంత లోకువ. తనంటే తన ప్రాణాలు పరుస్తున్నాడనా? ఏమాత్రం అవకాశం చిక్కినా, తన యిష్టాన్ని ప్రదర్శించుకోడానికి ఏమాత్రం వెనకాడ లేదు.

స్టాఫంతా కలిసి పిక్‌నిక్‌లో అంత్యాక్షరి ఆడుతున్నప్పుడు అతనికి 'హ' అనే అక్షరం వస్తే 'హమే తుమ్ సే ప్యార్ కితనా, మేహమ్ నహీ జాన్ తే. మగర్ జీనహీ సక్తే తుమ్హారే బినా' (నువ్వంటే నాకెంత ప్రేమో తెలీదు. కానీ నువ్వు లేకుండా మాత్రం (బతకలేను) అంటూ పాడుతూ తనవైపే చూస్తున్న అతని చూపుల్లోని ఆర్తి గుర్తొచ్చింది. తన ప్రేమనీ, యిష్టాన్ని తన ప్రతి చేష్టలోనూ ప్రదర్శిస్తూ, మిగతా ఆడపిల్లల్లో అసూయని రేపుతూనే వున్నాడతను. నిజంగా ఏమాత్రం రెసిప్రోకేషన్ లేకుండా ఎవర్నైనా యిలా లవ్ చెయ్యడం సాధ్యమా! ఏమో! మరీ ఇంత ఇంటెన్సిటీ వుంటుందా ప్రేమలో! ఆలోచించగా ఒకవేళ అంతరాంతరాల్లో తను కూడా అతను పే చేసే అటెన్షన్ని ఎంజాయ్ చేస్తుందా?

శ్వేత మనసులో మెల్ల మెల్లగా చిరాకు మాయమై 'పాపం మహేష్. తనని చాలా బాధపెట్టేనేమో' అనే భావం చోటు చేసుకోసాగింది. తన వల్లే అతను వెళ్ళిపోతున్నాడన్న భారాన్ని భరించలేకపోయింది.

ఆ మధ్యాహ్నం లంచ్ టైమ్‌లో మొత్తం అవనికి వివరించి తీర్చుకోసమన్నట్లుగా అవని వైపు చూసినప్పుడు, అవని ముఖం అభావంగా వుండడం చూసి ఆశ్చర్యపోయింది.

''అదేమిటలా చూస్తుండిపోయావ్? నేనిప్పుడేం చెయ్యాలి?'' బేలైపోయింది శ్వేత.

''ఎందుకంత బాధ? అతను నువ్వంటే పడి ఛస్తున్న విషయం నీకు తెలుస్తున్నా, నీకేమాత్రం స్పందన లేదు కదా! ఇక మీదట నిన్ను చూపులతో, చేష్టలతో సతాయించే వాళ్ళుండరు. అదేగా నువ్వూ కోరుకుంటోంది. 'యద్భావం, తద్భవతి' అలా కావాలనే కోరుకునుంటావు. సంతోషించు'' నిష్ఠూరమాడింది అవని.

''అదికాదు. నా మూలంగా అతను వెళ్ళిపోవడం నాకిష్టం లేదు. అతనికీ కంపెనీలో మంచి ప్యూచరుంది. నా కారణంగా అది చెడిపోవడం భరించలేను'' శ్వేత సున్నిత హృదయంలో అపరాధ భావం.

''అవ్వా కావాలీ, బువ్వా కావాలీ అంటే యిదే మరి. నీ యిష్టం నువ్వెలా టేకిల్ చేసుకుంటావో

చేసుకో. ఒక్క విషయం మాత్రం గుర్తుంచుకో. మనమంటే ప్రాణాలు పెట్టేవాళ్ళు దొరకడమంత అదృష్టం ఇంకేదీ ఉండదీ ప్రపంచంలో. అదొక అపూర్వ వరం. వదులుకుంటావో, పదిల పరుచు కుంటావో ఆలోచించుకో. అయినా నా సలహాలు నీకేం పనికి వస్తాయి. నే వస్తాను'' అంటూ లేచి వెళ్ళిపోయింది.

★ ★ ★

గ్రౌండ్ ఫ్లోరాఫీస్‌లో వున్న మహేష్ కేబిన్‌లో ఫోన్ మోగింది.

''హల్లో! మహేష్‌గారూ, నేను శ్వేతని'' మహేష్ చెవిలో రవిశంకర్ సితార్ రాగాలు!

''శ్వేతగారూ! వన్ సెకన్. నా సెల్ నెంబరిస్తాను. దానికి చెయ్యండి ప్లీజ్'' అంటూ నెంబరిచ్చి ఒక్క పరుగులో సెల్‌తో బయట లాన్‌లోకి చేరుకున్నాడు.

మరు నిముషం మొబైల్ మోగ్గానే ''సెల్‌కెందుకు చెయ్యమన్నానంటే, మొదటిసారి మీరుగా మీరు ఫోన్ చేశారు నాకు. మీ స్వరం, మీ మాటలు, జీవం లేని ఆఫీస్‌లోకాక, నీలాకాశం క్రింద హాయిగా నుంచుని విని, పరవశించాలని. చెప్పండిప్పుడు. కొంపదీసి ప్రైవేట్లేమీ చెప్పరు కదా'' చిలిపిగా అంటున్న గొంతులో ఆనందం చిందులేస్తోంది.

''అదేం లేదు కానీ మరీ ప్రతీదానికీ అంత భావుకతేమిటండీ? ముందుగా మీ చాక్లెట్లకి, లవ్లీ బాక్స్‌కి థాంక్స్. నెక్స్ట్ ఏమిటంటే, మీరు రిజైన్ చెయ్యడం లేదు'' శ్వేత వాయిస్‌లో అథారిటీ తొంగి చూసింది.

''ఊం! గిఫ్ట్ నచ్చిందన్నమాట. ఇంకపోతే రిజైన్ చెయ్యడం, చెయ్యకపోవడం నా యిష్టంకదా''

''నేను వద్దంటున్నా కదా!'' అదే స్టైల్లో అంటూ ''కేవలం నాకోసం మీ కెరీర్ పాడుచేసుకోవడం నాకిష్టం లేదు. అయినా ఏమిటీ మూర్ఖత్వం. ఒక అమ్మాయి కోసం మీకున్న మంచి ఫ్యూచర్ని ఫణంగా పెట్టడమేమిటి? మరీ టీనేజర్లా'' సుతిమెత్తగా శ్వేత చివాట్లు పెట్టింది.

''ప్రేమంటే తెలియనివాళ్ళు ఇలాకాక మరెలా మాట్లాడతారులెండి. అయినా మీరు మరీ యింత యిదిగా చెబుతున్నారు కాబట్టి, మీ మాట వినాలనే వుంది. కానీ ఓ చిన్న షరతు''

''ఏమిటది?'' భయపడుతూనే అడిగింది శ్వేత.

''మీరు చెప్పినట్టు వినాలంటే, మీరు రోజులో ఒక్కసారైనా యిలా ఫోన్ చేస్తుండాలి. నన్ను చూసి చిరాకు పడకూడదు. చిరునవ్వుల విందులు చెయ్యాలి. చివరిగా నా దేవేరిగా మారిపోవాలి'' మెత్తగా వున్నప్పుడే లొంగదీయాలనే ప్రయత్నం చేశాడు మహేష్.

''ఏమిటీ? ఎమోషనల్ బ్లాక్‌మెయిలా? ఆ! మరీ రెచ్చిపోతే అసలు మోసం వస్తుంది జాగ్రత్త. ప్రస్తుతానికి మనం ఫ్రెండ్స్ అంతే!'' ఒక్క మెట్టు దిగి వచ్చింది శ్వేత.

''ప్రస్తుతానికి అంటే భవిష్యత్తులో నా విన్నపాన్ని కన్సిడర్ చేసే ఛాన్సుందన్నమాట. థాంక్యూ మేడమ్! ఇప్పటికిది చాలు. అయితే నా రిజిగ్నేషన్ని చెత్తబుట్టలో వేస్తున్నాను. ఇవాల్టికీవిరాలు చాలు. ఫోన్ పెట్టేయండి. సంతోషం పట్టలేకపోతున్నాను. యాహూ.. అంటూ షమ్మీకపూర్ స్టైల్లో డాన్స్ చేసుకోవాలి.''

కిలకిలా నవ్వుతూ ఫోన్ డిస్‌కనెక్ట్ చేసింది శ్వేత.

నెక్స్ట్ మినిట్‌కంతా మహేష్ అవని దగ్గరకి చేరుకున్నాడు.

''అవని తల్లీ! నీకెలా థాంక్స్ చెప్పాలో అస్సలు తెలీడం లేదు. నువ్విచ్చిన సలహా మహా గొప్పగా వర్కవుటయింది. శ్వేత సెంటిమెంటల్, ఎమోషనల్, సాఫ్ట్‌హార్టెడ్ అని చెప్పి నాకు బాగా మేలు చేశావు'' అంటూ జరిగిందంతా వివరించాడు మహేష్.

''చెప్పు నీకేం కావాలి ఏదైనా సరే మంచి గిఫ్ట్ కోరుకో'' మహేష్‌లో సంతోషం పొంగి పొర్లుతోంది.

''మీ మనసు'' చాలా మెల్లిగా శెలవిచ్చింది అవని.

''అవనీ!'' అంటూ బిత్తరపోయాడు మహేష్.

''అవునూ! మీ మనసు! ఎందుకలా షాక య్యారు? మీ మనసంతా ఆక్రమించుకుంది మీ శ్వేతే కదా! అందుకే నా ఫ్రెండ్ శ్వేత నాక్కూడా సొంతమవ్వాలనుకుంటున్నాను. అంతే. కంగారేం పడొద్దు'' ఫక్కున నవ్వింది అవని.

''చంపేశావ్ కదా! ఒక్క క్షణం అదిరిపడ్డాను సుమా!'' అయినా నీకెప్పుడూ జోకేనా అవనీ! ఏమైనా శ్వేతకి నేమాత్రమైనా దగ్గరవ్వడానికి మంచి సలహా యిచ్చి గొప్ప సాయం చేసిన మంచి ఫ్రెండ్‌వి. ఎప్పుడూ నాకు గుర్తుండిపోయేలా చేశావు. నా సమస్యకి చక్కని పరిష్కారం చెప్పి నిజమైన స్నేహమంటే యిదే అని నిరూపించావు అవనీ. మెనీ మెనీ థాంక్స్. రేపు నీకో మంచి బహుమతి పట్టుకొస్తాను చూడు'' అంటూ .

'దిల్ చీజ్ క్యాహై, మేరీ జాన్ లీజీయే' అని పాడుకుంటూ హుషారుగా వెళ్ళిపోయాడు మహేష్.

'ఇట్స్ మై సైలెంట్ వేలెంటైన్. గిఫ్ట్ టు యూ. మై లవ్!' అని అనుకుంటుంటే అవని కళ్ళల్లో కదిలిన కన్నీటి పొరలో వెళ్ళిపోతున్న మహేష్ రూపం అస్పష్టమైపోయింది.

❀

## వేదాంతి

సినిమాల్లో సక్సెస్ కొంత ఆనందాన్ని ఇచ్చినా అపజయం కొంతకాలంపాటు కృంగదీస్తుంది. అయితే ఇలాంటి ఫీలింగ్స్ దరిచేరనీయకూడదదంటోంది సెక్సీ బాంబ్ బిపాషాబసు. 'ఇష్క్ హై తుమ్సే' చిత్రం ఈమధ్యే రిలీజ్ అయింది. ఈ సినిమా గురించి మాట్లాడితే ఆమె వైఖరిలో మార్పు కన్పిస్తోంది. ఈ సినిమా విడుదలైనప్పుడు చాలా నెర్వస్‌గా ఫీలయ్యానంటోంది బిపాషా. అయితే నా డిక్షనరీలో ఇలాంటి పదాలు లేనేలేవని ఆతర్వాతే తెలిసిందంటోంది. అంతేకాదు మన పని మనం చేసుకు పోవాలి గానీ ఫలితం గురించి ఆలోచించకూడదదంటోంది బిపాషా. అందానికి తగ్గ అభినయం ఉన్నా ఒకోసారి విజయం వరించదు అన్న సంగతి ఆమెకి అనుభవంలోకి వస్తున్నట్టుంది.

